I would like to inform that in the reference 1st cited, the Project Officer, ITDA, Srisailam has requested this office to issue necessary permission to the Chenchus. A copy of the above reference cited is enclosed herewith. The Divisional Forest Officer, Wildlife Management Division, Atmakur, is requested to submit this detailed remarks on the above subject matter immediately. residing in Kottala Cheruvu (village) to take up the fishery activity in the newly constructed Varadharaja Swamy Project, accordingly this office has addressed the Superintending Engineer, Irrigation Circle, Kurnool for the transfer of the fishery rights of Sri Varadharaja Swamy Project of Atmakur mandal to the Fisheries Department for taking up the development and disposal of the fishery wealth of the reservoir. In view of the standing instructions of the government issued vide G.O.No.100 and G.O.Ms. No.879 public works department dt.9-4-1964 for transferring of all the water bodies to the fisheries department to take up fisheries activities in them.

In the reference 5th cited, the Executive Engineer, Minor Irrigation works division, Nandyal has requested this office to obtain permission from the forest department to take up fish culture in the project as it is situated in Nagarjuna Sagar Tiger Zone.

Therefore, I request the Field Director, Project Tiger, Srisailam to please issue necessary permission to the irrigation department for transferring the fishing rights of the project to fisheries department for the development and disposal of the fishery wealth on par with Srisailam reservoir which is also situated in the wild life sanctuary area. I request for favorable action in the mater.

Yours faithfully
Deputy Director of Fisheries, Kurnool.

☛ లోపలి గ్రామాలనుండి రోడ్డుమీది కాలనీలలోకి తరలించిన చెంచులకు అటవీశాఖగాని/గి.సం.శాఖగాని ఎక్కడా పథకం ప్రకారం పునరావాసం ఏర్పాటు చేయలేదు. నాగలూటి, బైర్లూటి కాలనీని అటవీశాఖే ఏర్పాటుచేసింది కాని అక్కడ ఈ పథకం విఫలమైంది.

Since the initiation of the Planning era, it was not until the 2nd Five Year Plan that the Government of India sanctioned a scheme of 'Land Colonization of Chenchus' at Byrluti and Nagaluty gudems, as Centrally Sponsored Projects. Under this Project a Co-operative Land Colonization Scheme was started in March, 1957 for settling 100 households by providing them the following amenities:

1. Reclamation of 500 acres of land for cultivation purpose, providing 4 acres of dry land and 1 acre of wetland per family.
2. Irrigation facilities.
3. Construction of huts.
4. Purchase of plough and bullocks at the rate of 1 pair per family.
5. Supply of agricultural implements.
6. Supply of improved seeds.
7. Sinking of wells.
8. Common civic amenities.
9. Construction of staff quarters.

There was a long-standing rivalry between the two groups of Chenchus belonging to Nagaluti and Byrluti gudems, who were inducted into the Scheme as beneficiaries Lack of social cohesion among the people in the colony and the failure on the part of the officials to create strong leadership contributed to some extent to the failure of the programme. There is another important factor, which was neglected by the officials while planning and implementing the programme. As already mentioned, Chenchus mostly earn their daily bread by the wages earned through working in bamboo and timber coupes and forest plantations. When they do not get work in the coupes, they go in for collection of roots and tubers to fill their belly with. While asking the Chenchus to take up individual cultivation, the officials did not provide any means of subsistence to the tribals, who were compelled to bestow their time and energy continuously for two to three months for ploughing, sowing and harvesting. So, they left this job.

There was tank called 'Gosaikatta' in the colony for providing irrigation water into the adjoining farm lands. It was silted and needed re-excavation. The Society did not do this work. Besides, it had breaches on all sides which were not repaired. The Chenchus had, therefore, had no interest in agriculture.

There were other allegations of malpractices and irregularities in the implementation of the Scheme. Only 156 acres of land were fully reclaimed and 100 acres were partly reclaimed, as against an estimated target of 500 acres to meet the food requirements of the people of the Colony. The go down-cum office of the Society was never completed and the money spent on it was simply wasted. Only 15 bullocks were purchased for distribution among the 40 members of the Society. The level of cultural development of the Chenchus was so low that they were quite unaware of the official procedures involved in the implementation of the programme. So, they could not exert any pressure on the officials to ensure that the measures meant for their benefit were executed properly. (Vanya Jati: 1976 p.26-31). Thus, for the above mentioned reasons and lapses, the programme was an utter failure. ...*Census of India, Monograph Series, Part V-B(IV), The Chenchus. (p.29)*

☛ రెండవ పంచవర్ష ప్రణాళికలో (1957) బైర్లూటిగూడెం, నాగలూటిగూడెంలో 100కుంటుంబాలకు కాలనీ పథకం అటవీశాఖ చేపట్టింది. దీనిప్రకారం కుటుంబానికి 4 ఎకరాలమెట్ట, 1 ఎకరం పల్లం అటవీభూమిని చదునుచేసి ఇవ్వాలి. కాని 156ఎకరాల పూర్తిగా 100 ఎకరాలలో కొంత మాత్రమే చదునుచేశారు. 40మందికి 40జతల ఎద్దులిచ్చారు. గొసాయికట్టచెరువు మరమ్మతులు చేపట్టలేదు. వ్యవసాయపనుల కాలంలో చెంచులు అటవీఫలసాయం పోగుచేసుకోవడానికి వెళ్ళలేరు. కాబట్టి ఈ కాలంలో వారి ఆహారకొరత తీర్చే చర్యలు చేపట్టలేదు. డిపో, గొడౌను పనులు పూర్తి చేయలేదు. ఫలితంగా ఈ పథకం విఫలమైంది. ఇతర పెంటలనుండి తీసుకువచ్చిన చెంచులను నాగలూటి, బైర్లూటి గూడెంలో అటవీఫలసాయ సేకరణకు అవకాశం కల్పించడంలో తగాదాలు వచ్చాయి. ఇటువంటి తగాదాలే గిరిజనుల మధ్య పునరావాస పథకాలలో ఇప్పటికీ తలెత్తుతున్నాయి.

అటవీ హక్కుల గుర్తింపు చట్టం

అటవీహక్కుల గుర్తింపు చట్టం - పటం

గ్రామసభ ద్వారా గూడెంవారిగా అటవీహక్కుల కమిటీ ఏర్పాటు

తగిన రుజువులతో దరఖాస్తులు, మేప్‌లతో దాఖలు చేయడం

గుర్తింపుకార్డులు భూమిపై ఆనేహక్కు (గుడిసెలు,రాతికట్టలు) నాలుగు వైపులా పాలం సరిహద్దులతో వ్యక్తిగత అర్జీలు

పురాతత్వశాఖ, ఆంత్రపలాజికల్ సర్వే, ప్రభుత్వరికార్డులు సెన్సస్ ప్రచురణలు సెటిల్‌మెంట్ నివేదికలు వర్కింగ్ ప్లాన్, ప్రముఖ పరిశోధకుల పుస్తకాలు

గూడెం సరిహద్దులు, వాటి మధ్య స్థలాల పేర్లతో వనరుల పటం

అటవీశాఖ, కంపార్ట్‌మెంట్ బీట్లవారీగా అజమాయిషీ చేస్తుంది. కాని అటవీహక్కుల గుర్తింపు చట్టం ప్రకారం గూడెం సరిహద్దులే ప్రమాణం.

అభివృద్ధిపరమైన హక్కులు రోడ్డు, కరెంటు, ప్రభుత్వభవనాలు వగైరా

హక్కుల గుర్తింపు పూర్తి అయిన తరువాత, కోర్ ఏరియానుండి గూడెం అనుమతిస్తే 10లక్షల పరిహారం (భూమి, ఇల్లు, రవాణా వగైరా నిర్మాణానికి) హక్కుదారుల పునరావాసానికి ఖర్చుపెట్టాలి.

ప్రభుత్వ, పరిశోధన సంస్థలనుండి ఆధారాలు
కర్నూలుజిల్లా మాన్యువల్ 1885
"ది చెంచూస్" హెమెండార్ఫ్ (1943)
1965 జనగణన (సెన్సస్) ప్రచురణలు
అటవీశాఖ చెంచులకు కేటాయించిన భూములు, యాత్రికులకుదారులు, వసతులు వగైరా (1932)
"సోషల్ ఎకాలజీ ఆఫ్ చెంచూస్" అనిల్‌గుప్తా (1982)
"ది చెంచూస్" భౌమిక్ (1990)

ఉమ్మడివనరులు
గూడెం నివాసప్రదేశం, దేవతలు, సరులు, చెరువులు, కుంటలు, వెదురు, అటవీఫలసాయం, నీటివనరులు, స్మశానాలు, కందువలు-నిద్రపొలం చారిత్రక ప్రదేశాలు

చెంచులవంటి ఆదిమ తెగలకు వారిప్రాంతాలమీద ప్రత్యేక హక్కులు

జంతు, వృక్ష, జీవవైవిధ్య ప్రాంతాలు (మట్టలు,పొదలు) మేధోసంపత్తి హక్కులను (మందులు, వనమూలికలు) వనరులపటంలో గుర్తించుట

అడవిని, జీవరాసులను కాపాడే బాధ్యత గ్రామకమిటీలదే

తిరస్కరించిన అర్జీదారులకు సమాచారం. అదనపు ఋజువులతో మళ్ళ అన్న కమిటీలకు దరఖాస్తు చేసుకునే అవకాశం

అటవీశాఖ చేత ఋజువుల తనిఖీ

రాష్ట్రస్థాయి కమిటీ
అధికారులు + ముగ్గురు శాసనసభ్యులు తగిన ఉత్తర్వులు జారీ చేయడం

రెవిన్యూ డివిజనల్ కమిటీ
ముగ్గురు అధికారులు + ముగ్గురు నాయకులు అర్జీల తనిఖీ/ఆమోదం/తిరస్కరించుట

జిల్లాస్థాయి కమిటీ
ముగ్గురు అధికారులు + నాయకులు పట్టాలు ఇవ్వడం, ఆప్పీళ్ళు విచారించడం

- జంతు, జీవ, వైవిధ్య రక్షణకోసం గూడెంవారిగా కమిటీ ఏర్పాటు చేసుకోవాలి. ఉమ్మడివనరులు ఉపయోగించుకోవడానికి కొన్ని నిబంధనలు (సీజన్ వగైరా) విధించవచ్చు. వేట పూర్తిగా నిషేధం.
- సాగులో లేనందున పట్టాలకు కొన్నిచోట్ల అటవీశాఖ అడ్డు చెప్తుంది. ఈ విషయమై రాష్ట్రకమిటీకి ఉత్తర్వులు ఇవ్వాలి.

అహోబిలం, తుమ్మలబయలు చెంచుగూడేల చుట్టూ – అటవీహక్కుల గుర్తింపు చట్టం – పాటలు

పాట:
అనగనగా అడవి ఉంది అడవిలోన అన్ని ఉన్నాయి
రా చెంచు నువ్వె రావాలీ – అడవి హక్కుల కమిటి వేయాలి
అడవి హక్కుల కమిటి వేయాలి – పేర్లు అన్ని రాసి తీరాలి.
అన్ని చోట్లా పేర్లు రాసితీరాలి – పటాన్ని గీసి తీరాలి.
పటంలో పేర్లు అన్ని రాసితీరాలి–అడవి పేర్లు అన్ని రాసితీరాలి.
ఉత్తరాన గొర్రెగుంత – తూర్పున ఉక్కు స్థంబం
దక్షిణాన మోతకంబాయి – పడమర ఉన్న నక్క సరి
పటంలో రాసితీరాలి – అడవి హక్కుల పటంలో వ్రాసి తీరాలి

పాట:
అడవి మనదిరా అడవి బ్రతుకుమనదిరా
మట్ట మనది పేటు మనది, సెల మనది, మడమనదిరా
అడవి మనది అడవి బ్రతుకుమనదిరా
కొండమనది బంకమనది తేనెమనది
అడవిలోన పండ్లు మనవి, అడవి బ్రతుకు మనదిరా.
కుంటమనది చెట్టుమనది, కొండ మనది
మడ మనది వాగు మనది వంక మనది
అడవి మనది అడవిబ్రతుకుమనది రా

పాట:
రారో నరసింహ కొండకుపోదాము
అడవి హక్కులు రాద్దాము రారో నరసింహ
మన పెద్ద పేటు ఎక్కి బండల బావి అయిన,
మన పెంటలు ఉండేటి గొర్రె మాను గుంత
మర్రిసెల, చెంచప్పనాయుడు
నిద్ర పొలం హక్కుల్లో రాద్దాం ॥రారో॥
కత్తి రాయిపెంట అయిన రాద్దాం
చెంచప్ప నాయుడు అయిన రాద్దాం
పెద్దసెలమ, గుంత స్థలం అయిన రాద్దాం
పెద్దసెల, మెట్లసెల, మొట్లసెల, గుండ్లసెల
అక్కంసరి బాయి రాద్దాం ॥రారో॥
బుగ్గిబాయి అయిన రాద్దాం
కుంట్ల బాయి సైతం చింతిమానుసెల అయిన రాద్దాం 2
అడవి హక్కులను రాద్దాం ॥రారో॥

పాట:
చట్టం వచ్చినట్టుందే – హక్కులు ఇచ్చినట్టుందే
సభ పెట్టినట్టుందే – కమిటీ వేసి నట్టుందే
మొత్తానికి చెంచోడికి సున్నా చుట్టినట్టుందే
భూములు ఇచ్చినట్టుందే – కొలతలు వేసి నట్టుందే
హద్దులు రాసినట్టుందే – సరిహద్దులు రాసి నట్టుందే
మొత్తానికి చెంచోడికి సున్నా చుట్టినట్టుందే

పాట:
తుమ్మలబైలు అందం చూడు – బైలున ఉన్న కొండలు చూడు..
మంతన్న ఓ మంతన్న
1. వీర్ల స్వామి కొండను చూడు – కొండన ఉన్న నిమ్మల చూడు
   తోళ్ళగుండం అందం చూడు – గుండంలో తేలాడే దోరలు తోళ్ళను చూడన్న
2. మెట్లుకొండ అందం చూడు – కొండన ఉన్న జాలు చలమను చూడు
   నీళ్ళ కోసం చలమకు వచ్చె జీవులు చూడన్న
3. చేదుకొండ అందం చూడు – కొండనుఉన్న గడ్డిని చూడు
   గడ్డిలో ఉన్న దుప్పులు చూడన్న
4. కనికల గుండం అందం చూడు – గుండంలోన చేపలు చూడు
   ఆ మలుగు చేపల కోసం పొంచిన పోతన్నను చూడన్న
5. నీరుమద్ది మాకులు చూడు – మాకులుకున్న పెరలు చూడు
   తేనెకోసం తేనె పెరల దగ్గర ఎలుగును చూడన్న
6. బైలులో అల్లిమట్టలు చూడు – మట్టల క్రింద గుర్రుపెట్టి
   నిద్రపోతున్న పెద్దపులిని చూడన్న
   ఎలకనక్కరి పొదలు చూడన్న – ఆ పొదలు మాటున పండ్లకు
   వచ్చే పిట్టలు చూడన్న
7. ఎర్రసెల గుండం చూడు
   గుండం చలమ దగ్గర నడియాడే నెమలిని చూడన్న
   మన చెలికాడిని చూడన్న
8. నల్లకొండ అందం చూడు – ఆ కొండన ఉన్న ఈతపళ్ళు చూడన్న
   ఆ పండ్లకు వచ్చే ఎలుగుబావ ముచ్చట్లు చూడన్న
9. కిరుపెటె నల్లకొండ సాసనపు వెదుళ్ళు చూడన్న
   60 ఏండ్లకు వచ్చే వెదురు జొన్నలు చూడన్న
10. ఆ జొన్నల కోసం వచ్చె మన పదుసులు చూడన్న
    పడమటిని ఉన్న పాముదొన చూడన్న
    దొనలో ఉన్న కొండచిలువను చూడన్న
    దొన నీళ్ళుకు వచ్చె గొర్రెలు చూడన్న
    ఆ గొర్రెల కోసం పొంచి వున్న మన తాత కొండచిలువను చూడన్న
    ఓ మంతన్న

అటవీ హక్కుల చట్టంలో మిరాశీ హక్కులు గుర్తించాలి

చెంచుగిరిజన మరియు ఇతర పరంపరాగత అటవీ నివాసితుల (అటవీహక్కుల గుర్తింపు చట్టము 2008 (2/2007)

అధ్యాయము ... 4

అటవీ హక్కులు దఖలు పరచు విధానము :

6(1) ఈ చట్టమునకు లోబడి గ్రామ సభ పరిధిలో ఉన్న చెంచు వ్యక్తులకు లేదా వ్యక్తుల గుంపునకు ఇవ్వబడి అటవీ హక్కుల యొక్క విస్తృతిని స్వభావాన్ని నిర్ణయించే ప్రక్రియను ప్రారంభించే అధికారం గ్రామ సభకు గలదు. అట్టి హక్కుల వినియోగమునకై క్లెయిములు పొందుట నిర్ణయించుట మరియు వాటిని సరిచూచుట మరియు సిఫారసు చేసిన ప్రతిక్లెయిము ప్రాంతము యొక్క మ్యాపును తయారు చేసే రేఖా చిత్రమును రూపొందించుట ద్వారా పై పని ప్రారంభించబడును. గ్రామసభ ఆ మేరకు ఒక తీర్మానము ఆమోదించి దాని నకలు ప్రతిని సబ్ డివిజనల్ స్థాయి కమిటీకి పంపవలెను. ప్రతి చెంచు పెంట సరిహద్దుల మధ్య ప్రాంతాన్ని మిరాశీగా చెంచులు పిలుస్తారు. ఈ మిరాశీ పటాన్ని గీసి సామాజిక హక్కులుగా గుర్తించాలి.

<u>నిబంధనలు</u>

3. గ్రామసభ

(1) గ్రామ పంచాయితీ గ్రామ సభను నిర్వహించాలి. దాని మొదటి సమావేశములో కనీసం 10 మంది, ఎక్కువగా 15 మంది సభ్యులతో అటవీ హక్కుల కమిటీని ఎన్నుకోవాలి. అలాంటి వారిలో కనీసం 1/3 వంతు చెంచులకు చెందిన నామసభ్యులుగా ఉండాలి. ఆ సభ్యులలో కనీసం 1/3 వంతు చెంచు మహిళలకు అవకాశం కల్పించాలి.

4. గ్రామ సభ విధులు

(1) గ్రామ సభ నిర్వహించవలసిన విధులు ఇలా ఉన్నాయి.

(ఎ) అటవీ హక్కుల గూడెంలోని సంబంధించిన నిర్ధారిత పనిని అమలు చేయడం, వాటికి చెందిన క్లెయింలను స్వీకరించి విచారిండం.

(బి) కేంద్ర ప్రభుత్వ నిర్దిష్ట ఆదేశానుసారం, అటవీ హక్కు కోరేవారి జాబితాలను తయారుచేసి వారి పూర్తి వివరాలను, వారి క్లెయింలతో కూడిన రికార్డులను స్వీకరిస్తుంది.

(సి) వ్యక్తులకు, సంబంధిత అధికారులకు తగినంత అవకాశం ఇచ్చిన తరువాత అటవీ హక్కులపై అందిన క్లెయింలపై తీర్మానాలను ఆమోదించి వాటిని సబ్ డివిజనల్ స్థాయి కమిటీకి సమర్పిస్తుంది.

(డి) చట్టంలోని సెక్షన్ 4(2)కు చెందిన క్లాజ్ (ఇ) కింద పునరావాస ప్యాకేజీలను పరిశీలించి తగిన తీర్మానాలను ఆమోదిస్తుంది, మరియు

(ఇ) చట్టంలోని సెక్షన్ 5లోని అంశాలను అమలు చేయుట కొరకు వన్యప్రాణుల, అటవీ మరియు జీవనవైవిద్యం పరిరక్షణకు కమిటీలను ఏర్పాటు చేస్తుంది.

13. అటవీ హక్కుల నిర్ధారణకై సాక్ష్యాధారాలు :

(1) అటవీ హక్కులను గుర్తించుటకు, సంక్రమింపచేయుటకు కావలసిన సాక్ష్యాధారాలు

ఎ. పబ్లిక్ డాక్యుమెంట్స్, రాజపత్రాలు, జనాభా లెక్కలు, సర్వే, సెటిల్‌మెంట్ నివేదికలు, మ్యాప్‌లు, ఉపగ్రహచిత్రాలు, వర్కింగ్‌ప్లాన్స్, నిర్వాహక ప్రణాళికలు, సూక్ష్మ ప్రణాళికలు, అటవీ విచారణ నివేదికలు, ఇతర అటవీ రికార్డులు, అన్ని రకాల అటవీ చట్టాలు, పట్టాలు/లీజులు, కమిటీ నివేదికలు, ప్రభుత్వం కమిషన్‌లు, కమిటీల నివేదికలు, ప్రభుత్వ ఉత్తర్వులు, ప్రకటన పత్రాలు (నోటిఫికేషన్), సర్క్యులర్స్, తీర్మానము మొదలగు ప్రభుత్వరికార్డులు.

బి. ఓటరు గుర్తింపు కార్డు, రేషను కార్డు, పాస్‌పోర్టు, ఇంటి పన్ను చెల్లింపు రసీదులు, స్థానిక ధృవీకరణ పత్రాలు వంటి ప్రభుత్వ ఆమోదితదస్తావేజులు (డాక్యుమెంట్స్).

సి. ఇల్లు గుడిసె మరియు చదును చేయుట, కట్టలు కట్టుట, చెక్‌డ్యాం వంటి భూ సంబంధిత రికార్డులు.

డి. కోర్టు ఉత్తర్వులు మరియు తీర్పుల వంటి న్యాయ సంబంధిత రికార్డులు.

ఇ. ఆంత్రపాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా వంటి పేరు పొందిన సంస్థల పరిశోధన నివేదికలు, సాంప్రదాయకంగా అటవీ హక్కులు అనుభవిస్తున్నట్లు వివరించే పత్రాలు.

జి. బావులు, స్మశానవాటికలు, పవిత్ర స్థలాలు వంటి సాంప్రదాయబద్ధమైన ప్రాచీనకాలపు నిర్మాణాలు.

హెచ్. పూర్వపు భూమి రికార్డులలో నమోదు కాబడిన వ్యక్తులనుండి వంశవృక్షము తయారు చేయుట లేక పూర్వకాలంనుండి అట్టి గ్రామ నివాసి అని గుర్తింపు.

సామూహిక అటవీహక్కుల ప్రాంతాలను ఎలా గుర్తించాలి

సామూహిక అటవీ హక్కులు అంటే ఏమిటి?

సామూహిక అటవి హక్కులు అంటే చెంచువారు వారి తండ్రి, తాతల కాలం నుండి నివాసం ఉంటున్న గూడెం, పశువులు మేపే ప్రాంతము, వారు తేనె, బంక, గడ్డలు తీసుకువచ్చి అడవిలోని ప్రాంతము (భూములు) అలాగే వారి గుడిసెలు, దేవతలు కొలిచే ప్రాంతాలు, వారు చేపలు పట్టే చెరువులు, చెలమలు, వారి సమాధులు (గోరి) ఇవన్ని చెంచువారికి చెందినవి. గూడెము వారందరికి వీటిపై హక్కు ఉంటుంది. ఇవి కాక వాటిపై ఇతర ప్రాంతాలు ఇంకా ఏమైన ఉన్నా కూడా చెంచు గూడెమునకు హక్కు ఉంటుంది.

వీటిని ఏవిధంగా బొమ్మ గీయాలి (మ్యాప్)

గూడెము వారందరికి ఒక గ్రామ సభ పెట్టాలి. అందులో గ్రామస్తులందరు వారి గూడెము చుట్టు ఉన్న చెరువులు, మందిరాలు, సమాధులు ఇంకా పైన చెప్పిన స్థలాలు ఎక్కడ ఉన్నాయో చర్చించుకోవాలి. ఆ తరువాత వాటిని ఒక పటం రూపంలో తయారు చేసుకోవాలి. ఊరిలో ఉన్న ముసలివారి సహాయం తీసుకోవాలి. ఎందుకంటే వారికి పాత విషయాలు తెలుసు కాబట్టి.

అధ్యాయం.... 2

అటవీ హక్కులు

ఎమ్. గిరిజనులు ఇతర సాంప్రదాయక అటవీ వాసులకు అసందర్భంగా నిర్వాసితులు కాబడ్డ విషయంలో లేదా 2005 డిసెంబరు 13వ తేదికి పూర్వము పునరావాసము కొరకు వారి న్యాయపరమైన హక్కులను పొందకుండా చేస్తూ ఏ విధమైన అటవీభూమి నుండి తొలగించినప్పుడు ప్రత్యామ్నాయ భూమి సహా తిరిగి పునరావాసం పొందే హక్కు. అధ్యాయం 3 ప్రకారం అభయారణ్యంలోని వన్యప్రాణుల ముఖ్య నివాసం నుండి పులులు తిరుగు ప్రాంతం నుండి గిరిజనులను తొలగించే ముందుగా హక్కుల నమోదు పూర్తి చేయాలి. పునరావాస ప్రణాళికను గ్రామసభ ఆమోదించాలి. నల్లమల టైగర్ రిజర్వులో కోర్ ఏరియాలో 68 గ్రామాలు, కోర్ బయట 104 గ్రామాలు ఉన్నాయి. చెంచుల అనుమతి లేనిదే ఎవరు కూడా గూడెం ఖాళి చేయించవద్దు.

ఇ ఆదిమ గిరిజన చెంచుల హక్కుల నమోదు శ్రద్ధగా చేపట్టాలని సూచించింది.

చెంచుల హక్కులకు సాక్ష్యాలు

★ 1869లో అటవీశాఖ, యాత్రికులకు ఇచ్చిన నివాసం, సౌకర్యాలు, చెంచులకిచ్చిన హక్కులు, గ్రామసరిహద్దులు వివరంగా పేర్కొంది.

★ 1885లో 'ఎ మాన్యువల్ ఆఫ్ ది కర్నూలు డిస్ట్రిక్ట్ ఇన్‌ది ప్రెసిడెన్సి ఆఫ్ మద్రాస్' గజెటీర్‌లో నల్లమలలో చెంచుల జీవితం ప్రదేశాలను గూర్చి వివరంగా పేర్కొన్నారు.

★ 1961 జనాభా లెక్కల సందర్భంగా సెన్సస్ ఆఫ్ ఇండియా బైర్లూటిగూడెం మీద ఒక రిపోర్టు తయారు చేసింది.

★ 1942లో నాటి ప్రభుత్వం మహబూబ్‌నగర్ జిల్లా అమరాబాద్ ప్రాంతంలో లక్ష ఎకరాల భూమిని చెంచు రిజర్వుగా ప్రకటించింది.

★ 1931లో అప్పటి మద్రాస్ ప్రభుత్వం ప్రతి చెంచుపెంటకు సాగుభూమిని కేటాయించింది.

★ 1943లో హేమెండార్ఫ్ అనే మానవ శాస్త్రవేత్త చెంచుల మిరాశీ హక్కులను "ది చెంచూస్ ఆఫ్ హైదరాబాదు" అనే పుస్తకంలో వివరించారు.

★ 1982లో వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో (తిరుపతి) మానవ శాస్త్రవేత్త వి. గంగాధర్, అహమ్మదాబాద్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంటుకు చెందిన అనిల్‌గుప్తా చెంచుల అటవీ యాజమాన్యం పద్ధతులను గ్రంధస్థం చేశారు.

★ 1990 లో భౌమిక్ అనే మానవశాస్త్రవేత్త చెంచులమిరాశీ హక్కుల మీద "ది చెంచూస్" అనే పుస్తకంలో వివరించారు.

★ 1989 నాటి కర్నూలు, ప్రకాశం జిల్లాల రెవిన్యూ యంత్రాంగం ఫారెస్ట్ ఎన్‌క్లోజర్‌లలోగల చెంచు భూములను సర్వే చేసి మ్యాప్‌లను, రికార్డులను తయారు చేసింది.

★ ఈ ఆధారాలు, భూమిమీద రుజువుల ప్రకారం చెంచుల అటవీ హక్కుల నమోదు శ్రద్ధగా చేపట్టాలి. పూర్తి చేయాలి.

అటవీ హక్కులు గుర్తించే విధానం

1. రిజర్వ్ సరిహద్దుల దిమ్మలు నేలమీద సరిగాలేవు. అందువల్ల ఊరిసరిహద్దులతో పటం గీస్తే – దానిమీద అటవీశాఖవాళ్ళు రిజర్వ్ సరిహద్దులు గుర్తించుతారు. రిజర్వ్ అడవిలో మాత్రమే అటవీహక్కుల గుర్తింపు చట్టం వర్తిస్తుంది.
2. ఎదో ఒకనాడు గిరిజనుల అధీనంలో భూమిఉండి – తరువాత అందులో అటవీశాఖ వాళ్ళు ప్లాంటేషన్ వేసుకున్నా, ఇతర కారణాలవల్ల ఆ భూమి గిరిజనులు వదిలివెళ్ళినా, భూమిమీదగల రుజువులు, ఇతర ఆధారాలు, వదిలిపెట్టడానికి కారణాలు గ్రామసభ తీర్మానంతో సబ్‌డివిజనల్ లెవెల్ కమిటీకి పంపించాలి. ఈ సాక్ష్యాలను అటవీశాఖ తిరస్కరిస్తే సబ్ డివిజనల్ కమిటీ తగిన నిర్ణయం తీసుకోవచ్చు. సబ్‌డివిజనల్ లెవెల్ కమిటీలో అటవీఅధికారి ఒక సభ్యుడు మాత్రమే. సబ్‌డివిజనల్ లెవెల్ కమిటీ నిర్ణయం మీద 60రోజులలో జిల్లాకమిటీకి అప్పీల్ చేయవచ్చు. అటవీశాఖ రిమార్కులే తుదినిర్ణయంగా భావించరాదు. కమిటీదే తుదినిర్ణయం.
3. అటవీశాఖ ఎన్‌క్లోజర్‌లలో చెంచులకిచ్చిన భూములను ప్రకాశం, కర్నూలు జిల్లాకలెక్టర్లు సర్వే చేయించి రికార్డ్ తయారుచేశారు. ఆ మేరకు రెవిన్యూశాఖ పట్టాలివ్వాలి. ఈ విషయంలో తగిన సూచనలకోసం ఉన్నతాధికారులను సంప్రదించాలి.
4. ఎనిమిది దిక్కుల సరిహద్దులతో పెంటల పటంగీయాలి. వీలైనన్ని స్థలాలపేర్లు, వాటిని చెంచులు ఏ విధంగా వాడుకుంటారు వ్రాయాలి. (దారులు, దేవతలు, స్మశానాలు, నీటివనరులు, చారిత్రక ప్రదేశాలు, నసాబుస్థలం, రచ్చబండ వగైరా)
5. చెంచులు బంకచెట్లు స్వతంగా తీసుకుంటున్నచోట వారి పేరుతో వ్యక్తిగత హక్కుకింద నమోదు చేయాలి.
6. మిరాశీ హక్కును గుర్తించాలి. మిరాశీదారు ధర్మకర్త మాత్రమే. మిరాశీ వ్యక్తిగత హక్కుకాదు. గ్రామంలో అటవీ వనరులు, భూముల తగవులను తరతరాలుగా అన్ని విషయాలు సరిహద్దులు తెలిసిన పెద్దల నాయకత్వంలో చెంచులు పరిష్కరించుకుంటారు కాబట్టి ఆ వ్యవస్థను గౌరవించాలి.

7. అటవీశాఖ తిరస్కరించిన క్లైమ్‌లకు వారి అభ్యంతరాలకు సమాధానం ఇస్తూ, కొత్త సాక్ష్యాలు నమోదు చేస్తూ మరల సబ్‌డివిజనల్ లెవెల్ కమిటీకి దాఖలు చేయాలి.
8. గ్రామసరిహద్దుల మధ్యలో వన్యప్రాణులు తిరిగే చోట్లు, అరుదైనచెట్లు, మందుమొక్కలుగల చోట్లను చారిత్రక ప్రదేశాలను గుర్తించాలి. వాటిని కాపాడుకుని అభివృద్ధి చేసుకునే హక్కు గ్రామసభకు వస్తుంది. అందుకోసం నిధులను కూడా ప్రభుత్వం మంజూరు చేస్తుంది. వీటిమీద ఆదాయం పంచాయతీలకే దక్కుతుంది.
9. ఇచ్చిన పట్టాలలో పేర్కొన విస్తీర్ణం నేలమీద సరిగాఉందా, పట్టా నెంబరొకచోట, భూమి ఒకచోట ఉందా తనిఖీ చేయాలి. జి.పియ.స్. పరికరాన్ని ఆసామి చేతుల్లో పెట్టి అందరిముందూ అతని పొలం సరిహద్దులమీద నడిపించాలి. అప్పుడు అన్ని వివరాలు సరిగా ఉంటాయి. సోషల్ మొబిలైజర్ ఈ పరికరం పట్టుకుని తాను తిరగకూడదు.
10. కర్నూలుజిల్లా మాన్యుయల్ (1880) దగ్గరనుండి ఎన్నో సాక్ష్యాధారాలు చెంచులమీద ఉన్నాయి. అవసరమైతే గిరిజన సాంస్కృతిక పరిశోధన సంస్థలు, స్వచ్ఛంద సంస్థలను ఈ సాక్ష్యాల కోసం అడగాలిగాని ఏక పక్షంగా కమిటీ/ ప్రభుత్వం అటవీహక్కుల తిరస్కరించడంగాని, నిర్లక్ష్యం చేయడంగాని తగదు.
11. అభివృద్ధికోసం వివిధశాఖలు అనుమతి సంపాదించే అవకాశం ఈ చట్టంలో ఉంది. కొత్తగా గిరిజనుల స్వంత/ ఉమ్మడి ప్రయోజనాల కోసం అటవీభూమిని కేటాయించే అవకాశం చట్టంలో లేదు. తమవాడుకలో ఉన్న ప్రదేశాన్ని నమోదు చేయకపోతే, ఇక దానికి హక్కు శాశ్వతంగా రాదు. రికార్డులలో లేదని అటవీశాఖవారు ముందుముందు అడ్డుకుంటారు. అప్పుడే చింతలలో కొంతమందికి పట్టాలు రాలేదని సాగుచేసుకోకుండా అటవీశాఖ అడ్డుకుంటోంది.

(2) అటవీ సంరక్షణ చట్టం, 1980లో ఏమి ఉన్నప్పటికిని, కేంద్ర ప్రభుత్వం ఈ క్రింది ప్రయోజనముల కొరకు అటవీ భూమి కేటాయించవచ్చు. అవి ప్రభుత్వ యాజమాన్యంలో ఉండాలి. అందుకొరకు ఒక హెక్టారుకు 75 చెట్లకు మించి తొలగించరాదు. ఆ ప్రయోజనాలేమనగా:

ఎ. బడి
బి. ఆసుపత్రి
సి. అంగన్వాడి
డి. చౌకదుకాణం
ఇ. విద్యుత్తు మరియు టెలిఫోన్ లైన్లు
ఎఫ్. చెరువులు మరియు నీటి పైపులు వేయుటకు
జి. తాగు నీటి సరఫరా మరియు నీటి పైపులు వేయుటకు
హెచ్. నీటిని లేక వర్షపు నీటిని నిల్వ చేసే కట్టడాలు
ఐ. సాంప్రదాయేతర ఇంధన వనరులు
జె. చిన్న నీటి పారుదల కాలువలు
కె. నైపుణ్యం పెంపు, వృత్తి సంబంధ శిక్షణా కేంద్రాలు
ఎల్. రోడ్లు మరియు
ఎమ్. సామాజిక కేంద్రాలు

ఐ.టి.డి.ఎ. - శ్రీశైలం

ఉమ్మడి వనరులమీద తొక్కుడుకు కొలతలు ఇవ్వనక్కర్లేదు. అది సాధ్యం కాదు. దరఖాస్తులో ఆయా రకాల వనరులున్న స్థలాల పేర్లు ఇస్తే చాలు. శక్తి తయారు చేయించిన ఈ పటంలో ఐటిడిఎ వారు తరువాత కొలతలు జోడించారు. ఈ భూమిమీద తొక్కుడు అడుగుతున్నట్లు అటవీశాఖ అనుమానించింది. గిరిజనులు సొంత పట్టాలకోసం పట్టుపడుతూ, ఉమ్మడి స్థలాలమీద తొక్కుడు సంగతి పట్టించుకోవడంలేదు.

అడవిలో బతుకు తెరువులు - ఒకనాడు నేరం - ఈనాడు హక్కు

వచ్చింది కొత్త చట్టం - అడవిలో మన వనరులు భద్రం - శాశ్వత హక్కులు మీ సొంతం

ఎవరికి తెలియజేయాలి?

2006 అడవి హక్కుల గుర్తింపు చట్టం ప్రకారం మీరు, మీ గ్రామస్థులు అడవులను వాడుకొంటున్న వివరాలను మీ పంచాయితీ ఏర్పరచిన అడవి హక్కుల కమిటీకి తెలియజేయాలి.

ఎటువంటి వనరులకు హక్కులు లభిస్తాయి!

డిసెంబరు 13, 2006 వరకు మీ సాగులో ఉన్న **మరియు అనుభవంలో ఉన్న పోడు భూములు, చీపురు భూములు, మీ గ్రామస్థులు వాడుకుంటున్న నీటివనరులు, చేపడిబసలు, మగనాలి మెట్టలు, మొగలిపొదలు, కొమ్మ సంపెంగచెట్లు, పేక బెత్తం, అటవీ ఫలసాయాలు, చేపలవేట, పశువుల మేపు, మందు మొక్కలు, దారులు మొదలైన వాటన్నింటికి మీకు, మీ గ్రామానికి శాశ్వత అనుభవ హక్కు వస్తుంది.**

మీరు ఎలా తయారు కావాలి?

ముందు గ్రామస్తులందరూ సమావేశమై, మీ గ్రామ సరిహద్దులతో (గడి) ఒక పంట తయారు చేయండి. అందులో మీరు వాడుకొంటున్న స్వంత వనరులు, ఉమ్మడి వనరులను గుర్తించండి. పటంలో గుర్తించిన క్రమంలో అనుభవదార్ల పేర్లువ్రాసి పెట్టుకొని తయారుగా ఉండండి.

హక్కుల కోసం ఎలా దరఖాస్తు చేయాలి?

మీ పంచాయితీ గ్రామ సభ 10-15 మంది సభ్యులతో అటవీ హక్కుల కమిటీని ఏర్పరుస్తుంది. ఆ కమిటీకి మీ స్వంత, గ్రామ వనరుల మీద హక్కుల కోసం దరఖాస్తు చేయాలి. దరఖాస్తుతో మీ గ్రామపటం జతపరచండి. ప్రభుత్వం వారు దరఖాస్తుఫారాలు ఇస్తారు. వాటిని నింపి గ్రామ కమిటీకి ఇవ్వాలి. ఎంత త్వరగా ఇస్తే అంత మంచిది. దరఖాస్తు చేసిన తరువాత రశీదు తీసుకోవడం మరచిపోవద్దు. మీకు, అడవి హక్కుల కమిటీకి అన్ని విధాలా సహకరించడానికి ప్రతి వంద కుటుంబాలకు ఒక కార్యకర్తను సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ నియమిస్తుంది.

హక్కులు ఇచ్చే క్రమం

'అటవీహక్కుల కమిటీ' మీ దరఖాస్తులు తనిఖీ చేసి, గ్రామసభ ఆమోదించిన తరువాత రెవిన్యూ డివిజన్ స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీకి పంపిస్తుంది. ఈ హక్కులు వారసత్వంగా సంక్రమిస్తాయి. అమ్ముకోరాదు.

అటవీహక్కుల చట్టం, నిబంధనలు తెలుపు పుస్తకం గ్రామస్థాయి కార్యకర్త వద్ద, అటవీ హక్కుల కమిటీ వద్ద తీసుకోవచ్చు. దరఖాస్తు ఫారాలు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో దొరుకుతాయి. కాని దరఖాస్తులు మాత్రం మీ గ్రామ కమిటీ వద్ద మాత్రమే దాఖలు చేయాలి. రశీదు తీసుకోవడం మరచిపోవద్దు.

సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, రంపచోడవరం

✪ ఈ కరపత్రంలో భాగాన్నే పట్టాలమీద ప్రభుత్వం ముద్రించింది. కాని ఆ హక్కులు గుర్తించడంలో కొంత గందరగోళం అధికారులమధ్య చోటుచేసుకుంది. ఆ వివరాలు వెలికి తీయకుండా సెస్ (సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్‌స్టడీస్) ప్రచురించిన అధ్యయనంలో అసలు ఉమ్మడిహక్కులు గుర్తించే ప్రయత్నమే జరగలేదని పేర్కొన్నారు. కాని ఈ అధ్యయనంతో పాటు తీసిన డాక్యుమెంటరీ చిత్రంలో శక్తి, గిరిజనాభివృద్ధిసంస్థ తయారు చేసిన(2008) గిరిజనగ్రామపటం వ్యాఖ్యానంతో సహా చూపించారు.

✪ ప్రాంతీయ ఉద్యమాలు ఊపందుకుంటున్న ఆ రోజుల్లో తమ ప్రాంతంలో వాడుకలోనున్న పదాలు పట్టాపుస్తకాల మీద అచ్చువేయవలసిందిగా గాని, ఆ పదాలతో ఉమ్మడివనరులపటాలు తయారు చేయవలసిందిగా గాని ఉద్యమ కార్యకర్తలు ఎవరూ కోరలేదు.



అటవీ హక్కుల గుర్తింపు చట్టం - 2006
Recognition of Forest Rights Act, 2006

నివాసపు హక్కు
Right to live

చిన్నతరహా అటవీ ఉత్పత్తులపై హక్కు
Right to collect
Minor Forest Produce

కొండపోడు భూములపై హక్కు
Right on podu lands

అడవిలో పశువులను మేపుకొనే హక్కు
Right to Grazing

మందు మొక్కలపై హక్కు
Right on medicinal plants

చేపలు పట్టే హక్కు
Right on fishing

సంప్రదాయక అటవీ సంపదపై హక్కు
Right on traditional forest produce

మత సంబంధమైన స్థలాలపై హక్కు
Right on religious lands

మరియు అనుభవంలో ఉన్న పోడు భూములు, చిప్పురు భూములు, గ్రామస్థులు వాడుకుంటున్న నీటి వనరులు, చేపడి బసలు, మొగనాలి మెట్టలు, మొగలి పాదలు, పేకబెత్తం, అటవీ ఫలసాయం, దారులు మొదలైన వాటన్నింటి మీద మీకు, మీ గ్రామానికి శాశ్వత అనుభవహక్కు వస్తుంది

And Rights on Podu Lands, Tanks and Other minor water bodies, roads

అటవీ హక్కుల చట్టం - గిరిజనులకు వరం
Recognition of Forest Rights - Boon to Tribes

అటవీ హక్కుల చట్టం ప్రకారం వేట నిషేధం



మారుతున్న ఆహారపు ఆలవాట్లు

అడవిపంది బదులు ఊరిపంది, కారుకోడి బదులు బ్రాయిలర్ కోడి

From wildboar to pig, from jungle fowl to broiler chick changing consumption patterns from wildlife to livestock

Returning from market to home

ఊరపంది, బ్రాయిలర్ కోడితో సంతనుండి ఇంటికి

తుమ్మలబయలు గ్రామపరిసరాల జీవవైవిద్య పటంతో దరఖాస్తు

శ్రీ రివెనూడివిజనల్ ఆఫీసర్ వారికి, మార్కాపురం, ప్రకాశం జిల్లా.

అయ్యా

విషయం: గ్రామసభలు అటవీహక్కుల చట్టప్రకారం నిర్వర్తించవలసిన విధుల గూర్చిన సమాచారం కోసం తుమ్మలబయలు గ్రామం, దోర్నాలమండలం, గ్రామసభ సభ్యుల దరఖాస్తు.

సూచిక:

1. అటవీహక్కుల చట్టం నిబంధనలు (6ఎ) "సబ్ డివిజనల్ స్థాయి కమిటీ (ఎస్‌డిఎల్‌సి) విధులు: (ఎ) గ్రామసభలు నిర్వర్తించవలసిన విధులు, అటవీ హక్కుదారుల విధులు; వన్యప్రాణులు, అటవీ–జీవవైవిధ్యం, వృక్ష జంతుజాలం పరిరక్షణ గురించి ప్రతి గ్రామసభకు సమాచారం అందచేస్తుంది."
2. 4 గ్రామసభవిధులు (ఇ) "చట్టంలోని సెక్షన్ 5లోని అంశాలను అమలు చేయుట కొరకు వన్యప్రాణుల, అటవీ మరియు జీవవైవిధ్యం పరిరక్షణకు కమిటీలను ఏర్పాటు చేస్తుంది."

   తుమ్మలబయలు గ్రామానికి చెందిన అడవిలో అటవీహక్కులచట్టంలో పై నిబంధనల ప్రకారం అడవి – వన్యప్రాణుల రక్షణకు మా బాధ్యతలు నిర్వహించడానికి కావలసిన సమాచారం అందజేయవలసిందిగా కోరుతున్నాము.

   ఈ మేరకు వన్యప్రాణుల నివాసాల గూర్చిన మా గ్రామపటం జతపరచి గ్రామసభ తీర్మాణాన్ని పంపిస్తున్నాము. తమ నుండి సమాచారం రాగానే నిబంధనల ప్రకారం కమిటీలను ఏర్పాటు చేసుకుంటాము.

అటవీహక్కుల కమిటీ సభ్యులు

కాపీ: డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ వారికి, మార్కాపురం ఇట్లు

విధేయులు



- తెలుగుగిరిజన మాగాణి సమారాధన (Agency land survey) కోసం ప్రత్యేక యంత్రాంగం, ఒక స్పెషల్ ఆఫీసర్‌ను (స్థలీయ పి. సుబ్రహ్మణ్యం) నియమించారు. ఆ విధంగా చేస్తే అటవీహక్కుల గుర్తింపు కొంతైనా సరిగా నడుస్తుంది.

- రోడ్డుపక్కన ఇళ్ళు - దూరంగా అడవిలో పాలాలు; ఈ పరిస్థితులు అటవీ సంరక్షణకు, గిరిజనులకు లాభదాయకం కాదు. ఏదో ఒక రోజు రోడ్డుపక్కన ఉన్న అటవీభూములను బదులుగా యిచ్చి అటవీశాఖ రాజీపడక తప్పదు. ఈ మేరకు అటవీశాఖకు సూచనలు వచ్చినట్లు తెలిసింది. ఈ రోడ్డుపక్క అడవుల్లో అటవీఫలసాయం ఎక్కువగా ఉండదు. ఏది ఏమైనా ముందు తమ భూములకు పట్టాలకోసం గిరిజనులు పట్టుపట్టాలి. పట్టాలు వచ్చినవారికే ఈ బదిలీ పధకంవల్ల లాభం కలుగుతుంది.

అటవీహక్కుల చట్టం మొదటిదశ (2009) అమలులో అవకతవకలు

1. రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఛైర్‌పర్సన్, రాష్ట్రస్థాయి అటవీహక్కుల కమిటీ
2. ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటిడిఎ, చుండిపెంట శ్రీశైలం ప్రాజెక్ట్
3. రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్, ఛైర్‌పర్సన్, సబ్‌డివిజనల్ కమిటీ, (అటవీహక్కులు) మార్కాపురం ప్రకాశం జిల్లా
4. రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్, ఛైర్‌పర్సన్, సబ్‌డివిజనల్ కమిటీ (అటవీహక్కులు) ఆత్మకూరు కర్నూలు జిల్లా
5. రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్, ఛైర్‌పర్సన్, సబ్‌డివిజనల్ కమిటీ (అటవీహక్కులు) నాగర్ కర్నూలు మహబూబ్ నగర్ జిల్లా

అయ్యా / అమ్మా

విషయం : అటవీ హక్కుల నమోదులో లోపాలు - సరిదిద్దుట గూర్చి

1. బైర్లూటి గూడెం, కర్నూలు జిల్లా, ఆత్మకూరు మండలం సిద్ధాపురం పంచాయితీలోగల చెంచుగ్రామం. ఈపంచాయితీలో బైర్లూటిగూడెంతోపాటు నాగలూటి చెంచుగూడెంకూడా ఉంది. బైర్లూటిగూడెం అభయారణ్యంలో ఉంది. 1961 జనాభా లెక్కల సేకరణలో భాగంగా సెన్సస్ ఆఫ్ ఇండియా వారు ఈ గ్రామం మీద 63 పేజీల పుస్తకం ప్రచురించారు. ఈ పుస్తకం ప్రకారం దూర దూరంగా వున్న పోతురాజు పెంట, త్రిపురమ్మపెంటవగైరా పెంటల్లోగల చెంచులను తరలించి, బైర్లూటిగూడెంలో అటవీశాఖవారు స్థిరపరిచారు. ఈ గ్రామానికి రెండు స్మశానాలు ఉన్నాయి. చిగురులవారి స్మశానం 1 కిలోమీటరుదూరంలో త్రిపురమ్మపెంటలో ఉంది. మిగిలిన వారికి స్మశానం భవనాశినది వడ్డున ఉంది. సంకులమ్మ గ్రామం మధ్యలోఉండగా, మిగతా దేవతల స్థలాలు నాగమయ్య, వీరుడు, బయన్న, ఎర్రన్న, మల్లమ్మ, పోతురాజు, అంకమ్మ చుట్టుప్రక్కల అడవిలో ఉన్నాయి. వీరు కాక ఆయా కుటుంబాల ఇంటి దేవతలు, అప్పుడప్పుడు పూజించే తండ్రూటి, నందులస్వామి, గొలుసులమ్మ, వేమలమ్మ, చవడమ్మ, ఒంటి వీరన్న, మంతనాలమ్మ, కాటమరాజు, భైరవ దేవతల స్థలాలు కూడా ఉన్నాయి. భైరవుడి మంటపం, కోనేరు ఈ గ్రామంలో చారిత్రక ప్రదేశాలు. 1891 నాటి ఆటవీశాఖ ఉత్తర్వుల్లో పేర్కొన్న ఈ గ్రామ సరిహద్దులు. ఉత్తరం; కరక్కాయ తిప్ప, తూర్పు; రోళ్ళపెంట; దక్షిణం, మంత్రాలమ్మ కనుమ రోడ్డు; పడమర, రిజర్వు లైన్; నాగలూటిగూడెం సరిహద్దులు: ఉత్తరం- మునిమడుగులకాలువ, తూర్పు- పులుసుమామిడి, దక్షిణం- రిజర్వులైన్, పడమర- పాకసెల.

   అటవీహక్కుల చట్టం 2006 ప్రకారం ఈ పంచాయితీ గ్రామసభ, బైర్లూటిగూడెం అటవీహక్కుల కమిటీ ఏర్పాటు చేసుకొంది. చెంచుల వ్యక్తిగతహక్కులను గుర్తించింది. కాని స్మశానాలు, తండ్రూటి, పెద్దమ్మ, గరిగాలమ్మ మొదలైన దేవాలయ ప్రదేశాలను, భైరవుడి గుడి, కోనేరులను ఉమ్మడిహక్కుగా (సాంప్రదాయక హక్కు) గుర్తించలేదని, ఇవి సాంప్రదాయ హక్కులుగా నమోదు చేసుకోవాలని తమకు ఎవరూ చెప్పలేదని చెంచులు చెబుతున్నారు.

2. బిల్లకల్లు గ్రామం, లక్ష్మీపల్లి పంచాయితీ, బల్మూరు మండలం, మహబూబ్‌నగర్ జిల్లాలో చెంచు గ్రామం. ఈ గ్రామంలో రుషుల

చెరువు ఒకటే సామాజిక హక్కుగా గుర్తించారు. గ్రామంలోగల శ్మశానాలు, గుళ్ళు, నడకదారి, బండిదారి, ఇతర నీటివనరులను సామాజిక హక్కుగా గుర్తించలేదు. గొరికపీసులు అనే ప్రదేశంలో 45 మంది చెంచులు వ్యవసాయం చేసుకుంటున్నారు. వాటిని వ్యక్తిగత హక్కులుగా చెంచులు అడగలేదు. ఎందుకు అడగలేదు అంటే అధికారులు వద్దన్నారు. మా కమిటీలుకూడా వారు చెప్పినట్లే వింటున్నారు అని అన్నారు. బిల్లకల్లు అటవీ హక్కుల కమిటీ సమావేశంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పాల్గొన్నారు. బైర్లూటిగూడెం ప్రక్కనగల నాగలూటిగూడెం అటవీహక్కుల కమిటీ సమావేశంలో ఐటిడిఎ ప్రాజెక్ట్ ఆఫీసర్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పాల్గొన్నారు.

3. నల్లమల అడవులమధ్యలో శ్రీశైలం దేవాలయం ఉంది. ఎనిమిది దారుల గుండా, యాత్రికులు కాలినడకన ఈ దేవాలయానికి వెళ్ళేవారు. ఇప్పటికీ వెళుతున్నారు. యాత్రికులకు దారి, విడిది, మంచినీటి సౌకర్యాలు వగైరాలను గూర్చి అటవీశాఖ విస్తృతంగా తమ రికార్డులలో పేర్కొంది. అప్పటి మద్రాస్ ప్రభుత్వం చెంచులకు వ్యవసాయ భూములు కూడా ఇచ్చింది. ఇలా వందల యేళ్ళుగా వస్తున్న హక్కులు, చేసుకున్న పొలాలు, గ్రామంలో ఉమ్మడి వనరులు వీటిన్నింటితో ప్రతిపెంట వారిగా ఒక హక్కుల జాబితా పటం తయారు చేయవలసిన బాధ్యత చట్టప్రకారం ఆయా కమిటీలకు; అటవీహక్కుల కమిటీ, సబ్ డివిజన్ కమిటీ, జిల్లా లెవెల్ కమిటీలకు ఉన్నది.

4. సామాజిక హక్కుల కింద కొన్ని ముఖ్యమైన దేవాలయాలు, (సలేశ్వరం, మల్లెలతీర్థం, మంతనాలమ్మగుడి) చెరువులు తప్ప, ప్రతిపెంటలో ఉండే, స్మశానం, చెరువులు, బావులు, దేవతల చోట్లు, నసాబు పెట్టుకునే చోట్లను హక్కులుగా గుర్తించలేదు. ప్రకాశంజిల్లా దోర్నాలమండలం దోర్నాల గ్రామపంచాయతీలో కరెంటులైన్లు, ప్రాధమిక ఆరోగ్యకేంద్రం, కమ్యూనిటీ హక్కుల కింద, ఎర్రగొండపాలెం మండలం, వీరభద్రాపురం గ్రామపంచాయతీలో కరెంట్లులైను, అటవీఫలసాయం, వెంకటాద్రిపాలెం పంచాయతీలో వ్యక్తిపేరున కొత్తగాకట్టుకున్న గుడులు, చెరువులు, కృష్ణానదిలో చేపలు పట్టుకోవడం, జి.సి.సి.డిపో, స్కూలుప్రాంగణం, కమ్యూనిటీ హక్కులుగా గుర్తించారు. ఎర్రగొండపాలెం పంచాయతీ, చర్లతండాలో ఒకగుడి వ్యక్తిపేరున కమ్యూనిటీ హక్కుకింద గుర్తించారు. దోర్నాలమండలం పెదబొమ్మలాపురం పంచాయతీలో ఒక కరెంటులైను మాత్రమే కమ్యూనిటీ హక్కుగా గుర్తించారు. ఈ కమ్యూనిటీ హక్కులు చాలాచోట్ల వ్యక్తులపేర్లతో నమోదయినాయి. ఇలా కమ్యూనిటీ హక్కులు గుర్తించడంలో ఒక క్రమం పాటించలేదు.

5. ముసలిమడుగుచెంచుగూడెం, ముసలిమడుగు పంచాయతీలో కొత్తపల్లి మండలం కర్నూలుజిల్లాలో ఒక చెంచు గ్రామం. అటవీ అధికారులు తమను బలవంతంగా భూములనుండి తొలగించారని - తమ హక్కులు గుర్తించాలని గ్రామ పంచాయతీ కోరింది. గ్రామకార్యదర్శి వీళ్ళ అర్జీమీద సంతకం చేశాడు.

6. పెదచేమ, దోర్నాల మండలంలో ఒక చెంచు గ్రామం. ఈ గ్రామంలో చెంచులకు నాటి మద్రాస్ ప్రభుత్వం భూములు ఇచ్చింది. అటవీశాఖవారి వేధింపులు పడలేక, వారు చెంచుకుంట గ్రామానికి వలస వెళ్ళారు. ఈ గ్రామంలో ఎకో డెవలప్‌మెంట్ కమిటీ కూడా ఉంది. ఆ కమిటీ మేనెజ్‌మెంట్ ప్లాన్‌లోకూడా భూములు ఇచ్చినట్టు పేర్కొన్నారు. ఈ గ్రామంలో చెంచుల హక్కులను గుర్తించలేదు.

7. చుండిపెంట ఆత్మకూరుమండలం, కర్నూలుజిల్లాలోగ్రామం. ఇక్కడి చెంచుల అటవీహక్కులకమిటీ, తమ భూమి హక్కులను గుర్తించవలసిందిగా కోరుతూ అర్జీతోపాటు కర్నూలుజిల్లా కలెక్టరు ఉత్తర్వులు గతంలో ఈ సమస్యలను పరిశీలించవలసిందిగా ఐటిడిఎ ప్రాజెక్టుఆఫీసర్-సుండిపెంట ఫారెస్ట్‌రేంజ్ ఆఫీసర్‌కు వారి అర్జీమీద వ్రాసిన సిఫారసుగల ఈ కాగితాన్ని కమిటీవారు జతపరిచి ఇచ్చారు.

8. శ్రీశైలంలో మేకలబండ చెంచులు తాము చేసుకుంటున్న భూములను అటవీహక్కుల చట్టం ప్రకారం గుర్తించవలసిందిగా

దరఖాస్తు చేసుకున్నారు.

9. పాలుట్ల గ్రామంలో చెంచుల అటవీ భూములను సుగాలీలు ఆక్రమించుకున్నారని, సుగాలీల బాధపడలేక చెంచులు గ్రామం వదిలి పోవాలనుకుంటున్నారని ఎకో డెవలప్‌మెంట్ ప్లాన్‌లో పేర్కొన్నది. తన భూములను సుగాలీలు ఆక్రమించారని ఆవుల ఈదన్న వగైరాలు చేసిన ఫిర్యాదును పరిశీలించవలసిందిగా, మార్కాపురం వన్యప్రాణి అటవీ డివిజన్ అధికారి, గంజివారిపల్లె ఫారెస్ట్‌రేంజ్ ఆఫీసర్‌కు పంపించారు. తమకు న్యాయం జరగలేదని ఆవులఈదన్న, పాలుట్ల చెంచులు అంటున్నారు.

10. గుంటూరుజిల్లా బొల్లపల్లిమండలం ఎర్రవేణి చెంచుకాలనీలో తమ పొలాలు ఆక్రమించే ఉద్దేశంతో సుగాలీలు తమ పెంటమీద దాడి చేశారని చెంచులు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

11. ఒకే సాక్ష్యం ఉందని చాలా క్లైయిమ్‌లను తిరస్కరించారు. కాని పొలంలోగల రుజువులను నమోదు చేయలేదు, లెక్కలోకి తీసుకోలేదు.

12. అడవి - రెవిన్యూ సరిహద్దులను మేప్‌లమీదగాని, భూమిమీదగాని గుర్తించలేదు. భూమిమీద చాలాచోట్ల ఈ సరిహద్దులు లేవు. అందువల్ల ఎటువంటి భూమిలో ఉన్నది తెలియక చెంచులు క్లైయిమ్‌లు దాఖలు చేయటంలో గందరగోళానికి గురైనారు.

13. సబ్ డివిజన్ లెవెల్ కమిటీ తగినంత అవగాహన కల్పించాలని చట్టం చెపుతుంది. చెంచుల వంటి ప్రిమిటివ్ ట్రైబల్ గ్రూప్ హక్కుల గూర్చి ప్రత్యేకశ్రద్ధ వహించాలనికూడా చట్టం చెపుతుంది.

14. సబ్ డివిజన్ లెవెల్ కమిటీ 15-12-2008న మార్కాపురంలో సమావేశం అయి హక్కుల నివేదికను జిల్లా లెవెల్ కమిటీకి పంపింది. జిల్లా స్థాయి కమిటీ 16-1-2009న ఈ హక్కులను కొన్ని సవరణలతో ఖరారు చేసింది. ఈ నివేదికను గిరిజన సంక్షేమశాఖ - వార్తాపత్రిక, (సాక్షి) 1-2-2009 ప్రకాశం జిల్లా ఎడిషన్‌లో ప్రచురించింది.జిల్లా స్థాయి కమిటీ నివేదికను మార్కాపురం రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ 20-2-2009న ఐటిడిఎ ప్రాజెక్ట్‌ఆఫీసర్‌కు పంపించారు. సబ్ డివిజన్ లెవెల్ కమిటీ తిరస్కరించిన క్లైయిమ్‌ల మీద అప్పీల్ చేసుకునే గడువు ఇవ్వలేదు.

15. కేంద్ర ప్రభుత్వంలోని గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ అటవీహక్కులచట్టం అమలుకు బాధ్యత వహిస్తుంది. సంప్రదాయకంగా గిరిజనులు అనుభవించే వివరాలగూర్చి సెన్సస్ ఆఫ్ ఇండియా, ఆంత్రోపొలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణ సంస్థలు, ఇతర ప్రముఖ మానవ శాస్త్రవేత్తల రిపోర్టులను అధికారులకు పంపి తగినంత చైతన్యం వారిలో కలిగే ప్రయత్నం చేసినట్లు కనిపించలేదు.

16. ఈ లోపాలన్నీ సరిదిద్ది అన్నిపెంటల్లోగల చెంచులకు న్యాయం చేయవలసిన బాధ్యత పూర్తి చేయవలసినదిగా మనవి.

శక్తి స్వచ్ఛంద సంస్థ, 305, జనప్రియ ఏబోడ్స్, గాంధీనగరం, హైదరాబాద్-80 ఫోన్: 040-66624787



దోర్నాలమండలం నల్లగుంటపంచాయతిలోగల ఆరు చెంచుపెంటలలో ఉమ్మడివనరుల గుర్తింపుకోసం దరఖాస్తు ఇచ్చారు. గూడెంవారీగా వారు దాఖలు చేసిన గ్రామపటాలు ఆయా పెంటల పరిసరాలను వర్ణిస్తాయి.

Customary usages in six hamlets of Nallagunta Panchayat

Nallagunta Panchayat in Dornala Mandal of Prakasam district has Chenchu population in six hamlets: 1. Rollapenta 2. Mantanala 3. Korraprolu 4. Nallkuntabodu 5. Pothanna gudem and Ayyannakunta

All these habitations have their traditional customary boundaries and a village council headed by 'Peddamanishi'

ROLLAPENTA

The traditional customary boundaries of the hamlet/ tenure Rollapenta are North-Peda Cheruvu, South-Chinamantanala hamlet, East-Byrlutigudem of Kurnool district and West-Mantanala. The hamlet has a Traditional village counsel presided by 'Peddamanishi'. The village is having a Burial ground. There are many temples and sacred places in the habitat Venkateswara swamy temple, Tandrooti bayanna swamy temple, Tirumala devudu etc. The Chenchus collect gum from the trees from Chinamantanala hill. Chenchus collect bamboos from Janda konda.

There are two water sources: 1.Budida kunta, 2.Pachi Kaluva and Tandruditi Jalu Drinking water.



Wildlife drinks water from Budida kunta, Chenchus collect drinking water from Paachi Kaaluva (drinking water in camping site) .There is kattacha road going to Peddacheruvu hamlet to the Srisailam temple. There is gate put up by forest dept restricting vehicle movement and thereby creating shardships for bringing provisions to the village. Now and then the Chenchus in this village are prevented by forest dept from constructing huts. There is a forest bungalow in the hamlet. Some of the Chenchu families living in the bungalow and others are reconstructing the huts. Whenever they are removed and continuing to stay in the same place. The Rollapenta hamlet is among the noncore villages of RajivGandhi wild life sanctuary/ NSTR (Nagarjuna Sagar Tiger Reserve). The villagers are prevented from taking up cultivation by forest department. The village is having an eco development committee constituted by forest department. The village has VTDA (Village Tribal Development Agency) formed by Tribal welfare department through ITDA, Srisailam (Chenchus). Neither individual claims nor community claims were recorded in this hamlet. Though the Chenchus of this Rollapenta habitat submitted claims for the recognition of community enjoyments in form-B to the appropriate authorities, they did not respond so far. One of the families has mirasi rights in colleting certain MFP particularly Rock bee honey from the cliffs. All the families have individual trees yielding the gum. The sales of gum and honey and other MFPs are important income sources.

Rastas (Footpaths):

1. Tandruti Bayanna Swamy Jalu.
2. Rollapenta to Pachikalva to Tirumaladevudu.
3. Rollapenta to Chinamantanala Konda.
4. Rollapenta Pecheruvu.
5. Rollapenta to Budidakunta.
6. Rollapenta to Korlagundam to Devarakonda.

PEDDA MANTANALA

The boundaries of Pedda Mantanala Chenchu habitat of Nallagunta panchayat are North-Tummalabayalu, East-Malikarjunpuram, West-Rollapenta, and South-Nallaguntla hamlets.



The Kurnool–Guntur highway passes through this village. This village is in the pilgrim path to Srisailam. Chenchus collect MFP from Yeddulapenta, Yetipaaya etc. There are two dwelling sites 1.Cheruvugudem 2.Pedamantanala. There is a big tank. The Chenchus collect fish from this tank. There is a Burial ground. Annual festival is celebrated for the goddess 'Mantanalamma' Kappadevara etc. There are two Mantanalamma temples. The Chenchus collect honey from Lingam sari, pillagattu peda konda to Lingam sari having sanagadilu (small caves with honey) China Edigadi sari and Kudapasari (rock bee honey source is shared by Mantanala and Peda Chama villages. But Pedachama village in Dornala Panchayat.

There are number of kuntas/ Chelams (water sources) in this village – Chinakunta, pedakunta, Mantanalamma sela (drinking water source during festival time for Chenchus and also during gathering of NTFP), Nillasela, Chinagudem sela, kanugulasela, Pedda gundam sela, Arisalamabavi – (drinking water in the camp site). Rest of the kuntas are drinking water sources for wildlife.

Bamboo is collected near arichelamabhavi.

Chenchus are informing that a tiger family moves between a place Tekulapenta to Dunnapothula sela. A place Bettuudatalasal is the habitat of Malabar squirrel.

Yeddulapenta, Guvvimanusela, Beetudatalasela, Bandlapaya, Mantikondavagu are habitats of antelopes, Sambhars etc.

Date fruits (Ethapandlu) collected from Bandlapaiselavagu, Mantikondavagu. Usiri is collected between Kothadari, Vankakalva. Adda leaves are collected from Peddagudem sela, Kanugulasela, Tunkisela. Gum is collected from Gudisalkadikonda, Chenchula konda. At a place Mantanalamma sela, Bears, Langurs move around.

The village was allotted cultivation land by forest department during British time (Proceedings No.321, Press date: 15-7-1932 from Chief Conservator of Forests, Madras). The forest department taken up plantation work in the lands is six Chenchu families. No alternative land was given to them. The individual claims were allowed under RFA. The Sarpanch of the Grampanchayat and the forest right committee applied for the recognition of community enjoyments. So far there is no response from the officials. The habitat is having the eco-development committee and VTDA.

Rastas (Footpaths):

1. Tekulapenta to Mantanalacheruvu gudem.
2. Mantanala to Mantanalamma sela.
3. Arachelam to kanugusela.
4. Mantanala to Cheruvu to Cheruvugudem.
5. M.Cheruvugudem to Nallagunta via kurava.

KORRAPROLU

The traditional and customary boundaries of Korraprolu habitation are North-Pedakonda, East Chenchu kunta, West Mantanala, South-Nallagunta revenue lands. The village is having a sacred place for Pothuraju. There is a burial ground in the village. The Chenchus collect gum from the Pedakonda hill. Kurnool and Guntur highway passes through this village. The village has a water source Chinnakunta(tank) used by the cattle. Ramalayam is said to be in the revenue area. Chenchus collect mud from Buggakonda to plaster the houses. Sand is collected from Rallavagu. Cattle rearing place is Chakalidanibodu and Pedakonda. Udumulu, Kondagorrelu, Porcupine are in this place.

Rastas (Footpaths):

1. Korraprolu to Potharaju temple kalibata
2. Korraprolu to Pedakonda

NALLAGUNTA BODU

The traditional and customary boundaries of Nallagunta bodu hamlet are North-Nallagunta hamlet, East-Mallikarjunapuram and Yeddulabodu, South- Y.Cherlapalli Cheruvu gudem and West - Pothanna gudem. There are tanks, check dams, sacred places, and burial grounds in this village. Tirumaladevudu in Devudukonda, Chenchus offer prayers after their wishes are fulfilled. There Garikinakinakunta drinking water source for Chenchus, wildlife and cattle .Mangalavanikunta said to be in revenue land which is source drinking water for the cattle. From Antupayavagu Chenchus collect fish and from the checkdam cattle drink water and also Chenchus during MFP collection.

Cattle grazing places are Kurapentakonda. Chenchus collect Neredu, Gaddalu. Usiri, Soap nuts, Gum, Honey (Cheramakulu) and Karivepaku from Kurapentakonda, Mulakurava and Cheruvukadikurava. Antupayabhavi is drinking source to Chenchu.

There are Jungle crows, quails and other birds and Udumulu and Kondagorrelu, Bears, anteatersetc.



Rastas (Footpaths):

1. Nallaguntlabodu to Mullakurava
2. Nallagunta to Mulakurava
3. Nellikurva to Y. Cherlapalli kalibata.

AYYANNAKUNTA and POTHANNAGUDEM

The traditional and customary boundaries of Ayyannakunta and Pothannagudem habitation are North-Peda Mantanala, East-Nallagunta, West- Pathalapaya and Kattulakonda and South-Sudekulapadu. There are burial grounds, sacred places (Anjaneyaswamy temple, Mantanalamma, etc.), water sources (Ayyannakunta and Pothannagudem drinking water source for two villages and also cattle, Tripurasundaramma kunta, cattle, wildlife

and Chenchus drink water, Kummari kunta Chenchu, wild life and cattle drink water) Pullapetasela, Kurtikanumachelima, Deyyapu potu jalu are drinking water sources for Chenchus. People collect MFP from the hills and grazce their cattle.

Cattle grazing places are Pathakurava, Kampatoka, marrimanusela, kondetisela, guvvalagondi, Nemmi manutoka. Honey is collected from Krutikanumasari, Yerrsari (cliffs). Gum and Mahuva flowers, Usiri, wood apple, etha (date fruits) are collected from Patharlapaya, Bapanutisela, Nagurusela, Tegalasela, Jonjurudusela, Lakshmakkasela, Gottalatoka, Bodusumanusela, kondetisela, pedapenta, madugulladona, nadigadda, pothipaya sela, kruttikanuma sela. They stay in Chinamantanala during NTFP collection (camp site or Kanduva). Bamboo and grass for roofing is collected from in Chinamantanala.



Birds Kamujulu, Peacocks, Jungle crow, Palapitta etc birds and wildlife Tiger moves around Bapanutisela and Kondagorralu Udumulu, Bears, Indian Porcupine, wild bores, Aluva (Indian pangolin – ant eater), Rechukukkalu (Wild dogs), Jungle fowl.

Rastas (Footpaths):

1. Pothannagudem to Ayyannakunta - bandi rasta.
2. Ayyannkunta to Sudekulapadu to Guttalatuka - bandi rasta.
3. Ayyannakunta to Chinamantanala - bandibata.
4. Chinamantanala to Korti kanuma - kalibata.
5. Chinamnatanala to Pedapenta - kalibata.
6. Chinamantanala Gundla brahmeswaram - bandi bata.

ఉమ్మడిహక్కులు గుర్తించవలసిందిగా హైకోర్టు ఉత్తర్వులు

THE HON'BLE SRI JUSTICE N.V.RAMANA

WRIT PETITION NO. 21919 OF 2009

Oral order: **14-10-2009**

The petitioner states that he belongs to Scheduled Tribe. That he along with other made several representations, the latest being in the month of August, 2009, requesting the respondents to identify, conduct a survey, notify the community and their customary and traditional rights as per Scheduled Tribes and Other Traditional Forest Dwellers (Recognition of Forests Rights) Act, 2006, and it is his grievance that till date no action thereon had been taken. Hence, he seeks appropriate directions.

Heard the learned counsel for the petitioner, the learned Assistant Solicitor General for the Central Government, learned Government Pleader for Social Welfare, the learned Government Pleader for GAD and the learned Government Pleader for Revenue, and all of them agreed for disposal of the writ petition with the following directions:

The respondents are directed to consider the representation, said to have been made by the petitioner and others for identifying and recognizing their customary and traditional rights as per the provisions of Scheduled Tribes and Other Traditional Forest Dwellers (Recognition of Forests Rights) Act, 2006, and pass appropriate orders thereon in accordance with law.

Accordingly, the writ petition is disposed of. No costs.

SD/- PRABHA KALGIKAR
ASSISTANT REGISTRAR
SECTION OFFICER

✪ కోర్టుధిక్కారం కింద కేసు వేయవలసి వస్తుందని హెచ్చరించినా - ఇంకా సమాధానం ఏం చెప్పాలా అని అధికారులు ఆలోచిస్తున్నారే కాని ఉమ్మడిహక్కులు గుర్తింపుకు ముందుకు రావడంలేదు.

K.S. MURTHY

Advocate

26-3-2012

To,
The Revenue Divisional Officer,
Markapuram, Prakasham District
And The Chair Person,
Sub Divisional Level Committee for
Implementation of Recognition
Of Forests Rights Act, 2006, Markapuram
Division, Prakasam District.

Under the Instructions of my client , **Dasari** China Kondaiah, Son of Kondaiah , Aged: 37 years, R/o **Korra**prolu Village of . Dornala Mandal, Prakasam District you are here by addressed as follows:

1. That my client filed WP No 21919 of 2009 on the file of Hon'ble AP High Court **seeking a direction** to the authorities including you to notify the customary community rights of forest dwellers as per Scheduled Tribes and Other Traditional Forest Dwellers (Recognition of Forests Rights) Act, 2006.
2. Hon'ble court was pleased to direct you to look into representation made by my client to pass appropriate orders. The order is dated 14-10-2009. You had been sent the representation and the order copy.
3. That my client informs that you have not disposed off the representation as directed by the court inspite of several requests.
4. You are here by called upon to pass appropriate orders within two weeks or my client will be constrained to initiate appropriate proceedings including that under contempt of courts act.
5. Notice charges Rs10,000/- payable by you.

K.S.Murthy

Encl: The order copy photo stat

12-2-828/A/45, Amba Gardens, Mehdipatnam, HYDERABAD - 500 028

